# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 282 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | నవంబర్ | 21-11-2024 | వెల : .రూ. 5.00




## ఏపీ ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు మరిచిపోను

-గెలిచినా.. ఓడినా ఇక్కడే ఉంటా
-ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నా
-వైసీపీ పాలనలో రాష్ట్రం దివాళా
-అప్పుల ఊబిలో తీసుకెళ్లిన జగన్
-నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరిస్తూ వస్తున్నందుకు ధన్యవాదాలు
-ఇప్పుడిప్పుడే రాష్ట్రం కుదుటపడుతుంది
- ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

అమరావతి,
గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాన్ని తాను ఎన్నడూ మరిచిపోనని, ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

-మిగతా 2 లో

## అడ్డదారుల్లో సీఎం అయిన
# రేవంత్ రెడ్డి



- వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ఏముంది
- కెసిఆర్ కలుపుమొక్క కాదు..కల్పవృక్షం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

నవంబర్ 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): మహబూబ్‌నగర్
సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటా అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువని అంటూ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్రావు విమర్శలు గుప్పించారు. వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు

-మిగతా 2 లో



## మహారాష్ట్ర, జార్ఖండ్‌ల్లో మళ్ళీ ఎన్‌డీఏకే పగ్గాలు

- యూపీ ఉప ఎన్నికల్లోనూ బీజేపీకే మొగ్గ
- పలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు

నవంబర్ 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): -న్యూఢిల్లీ
మహారాష్ట్ర, జార్ఖండ్‌ల్లో పోలింగ్ ముగియడంతో వెంటనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడ్డాయి. రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ నేతృత్వంలోని కూటమిలే అధికార పగ్గాలు చేపట్టే అవకాశం వుందని పలు ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి.

-మిగతా 2 లో



## గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు విచారణ

### 26వ తేదీకి కోర్టు వాయిదా

హైదరాబాద్,నవంబర్ 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే

-మిగతా 2 లో



## రాష్ట్రాన్ని దివాళా తీయించారు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్
గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాళా తీయించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తునకు హైకోర్టు ఆదేశాలు ఇవ్వడాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా

-మిగతా 2 లో


## మీరేం చేశారో మేమేం చేశామో
# లెక్క తేలుద్దాం




- కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్
- కొండపోచమ్మ సాగర్‌లో భూములు గుంజుకున్న చరిత్ర మీది
- కొడంగల్‌లో భూసేకరణ చేస్తే కడుపుమంట దేనికి?
- అభివృద్ధి కోసం ఎవరైనా భూమి కోల్పోవాల్సిందే..
- మూడు రెట్ల పరిహారం ఇచ్చేందుకు నిర్ణయించాం: వేములవాడ ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం
- రెండుసార్లు పార్లమెంట్‌కు పంపినా 'బండి' రూపాయి తేలేదంటూ వ్యాఖ్య
- రూ.679 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / వేములవాడ
'మీరెన్ని కుట్రలు చేసినా.. కుతంత్రాలు పన్నినా.. పదేండ్లలో మీరు చేసిన అభివృద్ధికి.. పది నెలల కాలంలో మేము చేసిన అభివృద్ధికి పూర్తి లెక్కలు ఉన్నాయి. వాటన్నింటిపైనా చర్చ పెడదాం. ధైర్యం ఉంటే ఒక్కసారి అసెంబ్లీకి రా.. సామీ' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ప్రజాపాలన విజయోత్సవ యాత్రలో భాగంగా

-మిగతా 2 లో





## కులగణన 78 శాతం పూర్తి

### 90,56,383, నివాసాలలో సర్వే పూర్తి

హైదరాబాద్ నవంబర్ 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల గణన బుధవారంనాటికి 78 శాతం పూర్తయ్యింది. ఇప్పటి వరకు 90,56,383, నివాసాలలో సర్వే పూర్తి అయినట్టు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు

-మిగతా 2 లో



## రాబోయే వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

- హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అధికారులు
- హైదరాబాద్ వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచన

నవంబర్ 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):-హైదరాబాద్,
హైదరాబాద్ వాసులకు హైఅలర్ట్ .. రాబోయే వారం రోజుల పాటు ఎముకలు కొరికే చలి గ్యారంటీ.. ఇప్పటికే గత రెండు మూడు రోజుల నుంచి సిటీతో పాటు నగర శివారుని కోల్డ్ వేవ్స్ కమ్మేశాయి. ఇదే వెదర్ మరో ఏడెనిమిది రోజుల పాటు ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఇటు చలి..మరోవైపు

-మిగతా 2 లో

# మహారాష్ట్ర, జార్ఖండ్‌ల్లో మళ్ళీ ఎన్‌డీఏకే పగ్గాలు

(మొదటి తరువాయి)

మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి విజయం సాధిస్తుందని అంచనా వేయగా, జార?ండ్‌లో ఎన్‌డీఏకే తిరిగి అధికారమని ఈ సర్వేలు వెల్లడించాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమిదే మహారాష్ట్రలో అధికారమని మరికొన్ని పోల్స్ పేర్కొన్నాయి. మహాయుతి కూటమికి పీపుల్స్ పల్స్, చాణక్య, మాట్రిజ్ సర్వేలు స్పష్టమైన మెజారిటీని కట్టబెట్టాయి. అదే సమయంలో లోక్‌సాహి మరాఠీ, దైనిక్ భాస్కర్ సంస్థలు మాత్రం ప్రతిపక్ష ఎంవీఏ కూటమికే మొగ్గు చూపాయి.

288సీట్లు గల మహారాష్ట్రలో మెజారిటీ రావాలంటే 145సీట్లు రావాలి. 81 సీట్లు గల జార?ండ్‌లో మెజారిటీకి 41సీట్లు అవసరం. 23న ఓట్ల లెక్కింపు జరగనుంది. జార?ండ్‌లో 81 సీట్లకు గానూ కాంగ్రెస్-జెఎంఎం కూటమికి 53సీట్లు వస్తాయని ఆక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏకు కేవలం 25సీట్లే వస్తాయని ఇతరులకు మూడు సీట్లు వస్తాయని పేర్కొంది. పలు వార్తా సంస్థలతో కలిసి మాట్రిజ్ ఎగ్జిట్ పోల్స్ నిర్వహించింది. మహారాష్ట్రలో బీజేపీకి 150 నుంచి 170 సీట్లు వస్తాయని జోస్యం చెప్పింది. 48శాతం ఓట్లు లభిస్తాయని పేర్కొంది. కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాలకు కేవలం 110 నుంచి 130 సీట్లు వస్తాయని పేర్కొంది. ఈ కూటమికి 42శాతమే ఓట్లు లభిస్తాయని తెలిపింది. పది శాతం ఓట్లతో ఇతరలకు 8 నుండి 10సీట్లు ఇచ్చింది.

ఇక జార?ండ్‌లో ఎన్‌డీఏకు 42 నుంచి 47సీట్లు వస్తాయని మాట్రిజ్ ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి. ఇండియా బ్లాక్‌కు కేవలం 25 నుంచి 30 సీట్లు మాత్రమే వస్తాయని పేర్కొంది. మహాయుతికి 175 నుంచి 195సీట్లు వస్తాయని పీపుల్స్ పల్స్ సర్వే అంచనా వేసింది. ఎంవీఏకు కేవలం 85 నుండి 112 సీట్లు వస్తాయని, ఇతరులకు 7-12 సీట్లు వస్తాయని చెప్పింది. జార?ండ్‌లో ఎన్‌డీఏకు 44-53 సీట్లు, ఇండియా బ్లాక్‌కు 25-37సీట్లు, ఇతరులకు 5-9సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఇండియా బ్లాక్‌కు 45శాతం ఓటు వాటా రాగా, ఎన్‌డీఏకు 37శాతం ఓటు వాటా లభిస్తుందని ఆక్సిస్ మై ఇండియా జోస్యం చెప్పింది.

పి-ఎంఎఆర్క్యు అనే మరో సంస్థ మహారాష్ట్రలో ఎన్‌డీఏకు 137-157సీట్లు వస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో ఇండియా బ్లాక్‌కు చెందిన ఎంవిఎకు 126-146సీట్లు, ఇతరులకు 2-8సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఎలక్టోరల్ ఎడ్జ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ ఎంవీఏకు 150 స్థానాలు కట్టబెట్టింది. మహాయుతికి 121 సీట్లు, ఇతరులకు 20సీట్లు వస్తాయని పేర్కొంది.

పోల్ డైరీ అంచనాల ప్రకారం మహారాష్ట్రలో ఎన్‌డీఏకు 122-186, ఎంవిఎకు 69-121, ఇతరులకు 12-29 సీట్లు వస్తాయి.

చాణక్య స్ట్రాటజీస్ సర్వే ప్రకారం, మహాయుతికి 152-160, ఎంవీఏకు 130-138, ఇతరులకు 6-8 సీట్లు వస్తాయి.

మహారాష్ట్రలో మహాయుతి, ఎంవిఎ మధ్య హోరాహోరీ పోరు వుంటుందని లోక్‌షాహి రుద్ర సర్వే పేర్కొంది. వరుసగా 128-142సీట్లు, 125-140 సీట్లు లభిస్తాయని పేర్కొంది. ఇతరులకు 18నుండి 23వరకు సీట్లు రావచ్చని అంచనా వేసింది. లోక్‌పాల్ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ ప్రకారం 37-40శాతం ఓట్ల వాటాతో మహాయుతి 115-128 స్థానాలు గెలుస్తుందని అంచనా వేసింది.

43 నుండి 46శాతం ఓట్ల వాటాతో 151 నుండి 162 మధ్య సీట్లు గెలిచి ఎంవిఎ విజయం సాధిస్తుందని పేర్కొంది. 16 నుంచి 19శాతం ఓట్ల వాటాతో ఇతరులు ఐదు నుంచి 14సీట్లు గెలుపొందుతారని అంచనా వేసింది. ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు నిర్వహించిన ఉప ఎన్నికల్లో బీజేపీ ఐదు నుంచి ఏడు స్థానాలు గెలుచుకుంటుందని కొన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఢిలీ యూనివర్సిటీకి చెందిన సెంటర్ ఫర్ గ్లోబల్ స్టడీస్ (సీజీఎస్) నిర్వహించిన సర్వే మహారాష్ట్రలో మహాయుతి అలయన్స్‌కు, జార?ండ్‌లో ఎన్‌డీఏకు విజయం కట్టబెట్టింది.

# మీరేం చేశారో మేమేం చేశామో లెక్క తేలుద్దాం

(మొదటి తరువాయి)

రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం రూ.679 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం అక్కడే రాజన్న ఆలయ చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఆనాడు పాదయాత్రలో భాగంగా వేములవాడ రాజన్నను దర్శించుకుని మాట ఇచ్చానని, ఇందిరమ్మ రాజ్యంలో ఇప్పుడీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. గత సర్కారు పడావు పెట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారన్నారు. నియోజక వర్గంలోని కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తామని చెప్పారు. పదేండ్లలో రూ.20లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్.. రూ.100 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన చరిత్ర కేసీఆర్‌దని, ఇప్పుడు అదే వరి ధాన్యం 66 లక్షల ఎకరాల్లో కోటీ 53లక్షల మెట్రిక్ టన్నులు పండిందని వివరించారు.



### కేటీఆర్ ఊచలు లెక్కపెట్టక తప్పదు

'భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి. అన్ని లెక్కలూ తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళు తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ మరిది తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్' అని అన్నారు. పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నామని, అందుకు అధికారులు వస్తే దాడి చేస్తారా? అంటూ ప్రశ్నించారు. 'నా నియోజక వర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించ లేదు. సేకరిస్తానన్నది నాలుగు గ్రామాల్లో 1100 ఎక రాలు మాత్రమే' అని చెప్పారు. 'నీ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీ ఆర్ ఊచలు లెక్కపెడతారు' అని హెచ్చరించారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారని, భూ సేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు.

### పార్లమెంటుకు పంపినా రూపాయీ తేలేని 'బండి'

'పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. కరీంనగర్‌లో బీజేపీ ఎంపీని గెలిపిస్తే జిల్లాకు ఏం ఒరిగింది. రెండుసార్లు పార్లమెంట్‌కు ఇక్కడి నుంచి బండి సంజరుని పంపిస్తే రూపాయి పని కూడా చేయలేదు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కనీసం పార్లమెంట్‌లోనైనా ప్రశ్నించారా? ఈ ప్రాంత అభివృద్ధికి చిల్లి గవ్వనైనా తెచ్చారా..? అంటూ ప్రశ్నించారు. అంతకు ముందు మూడుసార్లు బీఆర్‌ఎస్ ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదని అన్నారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్ అని, పరిపాలన ఎలా ఉంటుందో నర్సింహారావు చూపించారని అన్నారు.

త్వరలోనే మిగతా రుణాలు మాఫీ :వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

రూ.30 వేల కోట్ల రైతు రుణాలకుగాను రూ.18 వేల కోట్లు మాఫీ చేశామని, మిగిలిన రూ.12 వేల కోట్ల రుణాలు త్వరలోనే మాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. గతంలో 20 శాతమే సాగైన సన్నరకం వడ్లు రూ. 500 బోనస్ ప్రకటనతో ఇప్పుడు 60 శాతం సాగయ్యాయని తెలిపారు.

రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే నాలుగేండ్లలో రూ.లక్ష కోట్లతో నాలుగు లక్షల ఇండ్లు నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ఇక్కడి మధ్య మానేర్‌లో నిర్వాసితులకు 4696 ఇండ్లకు రూ.250 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో '2024 రోల్ మోడల్ రెవెన్యూ చట్టం' తీసుకురాబోతు న్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్య నారాయణ, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్, డాక్టర్ సంజరు కుమార్, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, డీజీపీ జితేందర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు.

### 50వేల ఉద్యోగాల్లో ఒక్కటి తగ్గినా క్షమాపణ చెబుతా..

పదేండ్లలో 2లక్షల ఉద్యోగాలు ఇచ్చా మని కేసీఆర్ అబద్ధపు లెక్కలు చెప్పారని, తాము అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలో ఇచ్చిన 50 వేల ఉద్యోగాలను లెక్క కట్టి చూపిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్క తల తగ్గినా తాను క్షమాపణ చెప్పేం దుకు సిద్ధంగా ఉన్నానంటూ సవాల్ విసిరారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేండ్లు తీసు కున్నారని, 25 రోజుల్లో తాము 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్లు రుణమాఫీ చేశామని వివరించారు. ఈ లెక్కలన్నీ బయటకు తీసి చర్చకు పెడతామని, ధైర్యం ఉంటే నిజాన్ని ఎదుర్కొనే సత్తా ఉంటే అసెంబ్లీకి రావాలని కేసీఆర్‌కు సవాల్ విసి రారు. 'ఏలేశ్వరం పోయినా శనేశ్వరం వదల లేదన్నట్టుగా' బీఆర్‌ఎస్‌ను ఓడించినా వాళ్ల తీరు మారలేదని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి సంగతి తేలుస్తామన్నారు.

# అడ్డదారుల్లో సీఎంఅయిన రేవంత్ రెడ్డి

(మొదటి తరువాయి)

మాట్లాడారు. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న వరంగల్ సభలో ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాను. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్తాడేమో అనుకున్నాము కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్దాల నోటికి మొక్కాలి. అబద్దాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు ఏమీ కోల్పోలేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రైతుబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధును ప్రజలు కోల్పోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# గ్రూప్-1పిటిషన్లపై హైకోర్టు విచారణ

(మొదటి తరువాయి)

అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

# కులగణన 78 శాతం పూర్తి

(మొదటి తరువాయి)

సర్వేలో ములుగు జిల్లా ప్రథమస్థానంలో ఉండగా జనగాం, నల్గొండ జిల్లాలు ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. కామరెడ్డిలో 93.3 శాతం, మంచిర్యాల 93.2 శాతం, యాదాద్రి భువనగిరి 92.3 శాతం, నిజామబాద్ 91 శా తం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 90.9 శాతం జగిత్యాల 90.6 శాతం చొప్పున సర్వే పూర్తి చేశారని వివరించారు. గ్రేటర్ హైదరా బాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో 25,05, 517 నివాసాలు సర్వే చేయల్సి వుండగా, ఇప్పటి వరకు 13,91, 817 నివాసాల్లో (55.6 శాతం) సర్వే పూర్తయినట్టు తెలిపారు.

# రాష్ట్రాన్ని దివాళా తీయించారు

(మొదటి తరువాయి)

గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారింది.

చేతికందినన్ని అప్పులు చేయడం, ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చేయించుకునే పరిస్థితికి రావడం దారుణం. ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు. సాక్షాత్తు హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు. అదే రీతిలో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతోంది. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి ఏమేం విక్రయిస్తారో రాహుల్ గాంధీ చెప్పాలి" అని కేటీఆర్ ప్రశ్నించారు.

# రాబోయే వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

(మొదటి తరువాయి)

సీజనల్ వ్యాధులు విజృంభించే ఛాన్స్ ఉండటంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌పై చలి పగబట్టింది. జంటనగరాల్లో చలి తీవ్రత పెరిగింది. నగరశివారులో గత రెండు, మూడు రోజుల నుంచి కోల్డ్ వేవ్స్ వణికిస్తున్నాయి. ఇది మరో వారం రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఉదయం పూట మార్నింగ్ వాకర్స్, ఇంటి నుంచి బయటకి వెళ్లే ఉద్యోగస్తులు వణికిపోతున్నారు. హైదరాబాద్ నగర శివారులోని ఇబ్రహీంపట్నంలో రికార్డ్ స్థాయిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాజేంద్రనగర్‌లో 12.4, %దీఎజుూ%లో 12.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వచ్చే వారం రోజుల్లో చలి తీవ్ర మరింత పెరిగే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించడంతో జనం వణికిపోతున్నారు. ఎముకలు కొరికే చలితో నరకం చూడటం గ్యారంటీ అని బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అటు దక్షిణ తెలంగాణలో సాధారణ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో చలి పులి వణికిస్తుంది. సింగిల్ డిజిట్‌కు పడిపోయింది ఉష్ణోగ్రత. కొమురంభీం జిల్లా సిర్పూర్ యులో రికార్డ్ స్థాయిలో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. గిన్నెదరి 10.3 , తిర్యాణి 10.8, కెరమెరి 12.3, వాంకిడి 12.5, ఆసిపాబాద్ 12.7 , జైనూర్ 13.7 గా ఉష్ణోగ్రత నమోదయ్యింది. మంచిర్యాల జిల్లా జన్నారంలో 13.5, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ 11.5, బేల 11.9, చాప్రాల 12.1, అర్లి టి 12.1 సెంటిగ్రేట్ ఉష్ణోగ్రత నమోదయింది. మరోవైపు శీతాకాలంలో సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వింటర్‌లో శ్వాసకి సంబంధించిన సమస్యలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయని హెచ్చరిస్తున్నారు. వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని, హెల్తీ ఫుడ్ తీసుకోవాలని సూచిస్తున్నారు. వారం రోజుల పాటు చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ఇటు హైదరాబాద్‌వాసులతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలు వణికిపోతున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉండటంతో భయంతో బెంబేలెత్తిపోతున్నారు.

# ఏపీ ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు మరిచిపోను

(మొదటి తరువాయి)

2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపారు. "నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పూ చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగలుగాతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయినా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను" అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పైకి వెళ్లిందన్నారు. కీలక సమయంలో ప్రజలు ఘన విజయం అందించారని చెప్పారు. ఢిల్లీలో పరపతి పెరిగిందని.. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ.4వేలకు పెంచామని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళంగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు శాపాలుగా మారాయన్నారు. ఎంత తవ్వితే అన్ని తప్పులు బయటపడుతున్నాయన్నారు. వైసీపీ అప్పులతో ఏపీ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని విమర్శించారు.

# ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ సిబిఎస్‌ఈ బ్రాంచ్ విద్యార్థులకోసం వ్యవసాయ నేలలపై ఆసక్తికర అనుభవం...

**-పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు మరియు తెలంగాణ గ్రీన్ అంబాసిడర్, కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి.**





**దిల్‌సుఖ్‌నగర్, నవంబర్ 20, (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ సిబిఎస్‌ఈ బ్రాంచ్ విద్యార్థులు ఇటీవల హైదరాబాద్ సమీపంలోని వ్యవసాయ భూములకు విద్యా ప్రయాణం చేపట్టారు. ఈ ప్రయాణంలో విద్యార్థులు సాంప్రదాయ వ్యవసాయ విధానాలు, గ్రామీణ జీవన విధానాలపై విలువైన అవగాహన పొందారు. ఈ సందర్శన, అనుభవాత్మక విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి) 2020 లక్ష్యాలను, పర్యావరణ అవగాహన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లింది. ఈ యాత్రలో విద్యార్థులు, పట్టణ ప్రాంతాల్లోని విద్యావంతుల కుటుంబాల నుండి వచ్చిన వారు, వ్యవసాయం మరియు స్థిరత్వంపై తమ అవగాహనను పెంపొందించడంలో పాల్గొన్నారు. ఆవులు, మేకలు, దున్నపోతల పాత్రను విశదీకరించడం ద్వారా వ్యవసాయంలో వాటి స్థిరమైన పాత్రను అర్థం చేసుకోవడం. సాంప్రదాయ నీటి వ్యవస్థలను అన్వేషించడం, అందులో చెరువు బావులు మరియు హ్యాండ్‌పంపుల వంటి వాటిని చూడటం.వరిని గ్రైండ్ చేయడం, బియ్యం ఎలా ప్రాసెస్ అవుతుందో అనుభవించడం. ప్రకృతి వనరుల అద్భుతత, గ్రామీణ జీవన వైవిధ్యాన్ని అనుభవించడం.కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చూపించిన ఆసక్తి, అధ్యయనంలో ప్రతిభతో పాటు సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను అనుసరించి నేర్చుకునే ప్రయత్నాలను గోపాల్ రెడ్డి అభినందించారు. ఇలా అనుభవాత్మక విద్యా అవకాశాలు పర్యావరణం పట్ల, సామాజిక బాధ్యత పట్ల చైతన్యాన్ని పెంపొందించడంలో ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తాయని ఆయన అన్నారు. ఈ విద్యా యాత్ర NEP 2020 లక్ష్యాలకు ప్రేరణనిచ్చే విధంగా, అనుభవాత్మక మరియు చారిత్రిక అధ్యయనానికి నిదర్శనంగా నిలిచింది. తరగతి గదిలోని పాఠాలను నిజ జీవిత అనుభవాలతో అనుసంధానించడం ద్వారా విద్యార్థులు రైతులు, సాంప్రదాయ జ్ఞానం మరియు పర్యావరణం పట్ల గాఢమైన గౌరవాన్ని పొందారు. తెలంగాణ గ్రీన్ అంబాసిడర్లుగా, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారుల మార్గదర్శకంలో, విద్యార్థులు ప్రాక్టికల్ లెర్నింగ్ ప్రాముఖ్యతను ప్రతిబింబించారు. పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో తమ భాగస్వామ్యాన్ని ప్రదర్శిస్తూ, ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పర్యావరణ పరిరక్షణ మండలి పాఠశాల యాజమాన్యాన్ని అభినందించింది. ఇలాంటి కార్యక్రమాలు పర్యావరణ నాయకత్వానికి త్రాగుబోతులుగా నిలుస్తాయని మండలి పేర్కొంది.

## అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ మహాపుణ్యం

**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**



**షాద్ నగర్,నవంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ని చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో అయ్యప్ప స్వామలుకు మొదటి రోజు బిక్ష కార్యక్రమం. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారం తో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, గూనెల్లి రమేష్, విల్సన్ టైలర్ బాల్ రెడ్డి, అశోక్ గౌడ్ రవీందర్ గౌడ్, రమేష్, పోలే రాజేశ్వర్, నేతలు అగ్గనూర్ బస్వం, కట్ట వెంకటేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, కొమ్ము కృష్ణ, కృష్ణ రెడ్డి, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక సౌరభం చోటుచేసుకుంటుంది

**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**



**షాద్ నగర్,నవంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** బుధవారం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూఖ్ నగర్ 10వార్డులో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి,వినాయక స్వామి నవగ్రహ సహిత జీవ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి లతో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించన్న ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ చౌలపల్లి ప్రతాప్ రెడ్డిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రావణి, జ్యుమూద్ ఖాన్, అగ్గనూర్ విశ్వం,శివ శంకర్ గౌడ్, బాబర్ అలీ ఖాన్,అగ్గనూర్ బస్వం, ఇబ్రహీం,మురళీమోహన్,కట్ట వెంకటేష్ గౌడ్ ,కృష్ణ రెడ్డి తూపాకుల శేఖర్,సుదర్శన్,ముబారక్ అలీ ఖాన్,సందీప్ గౌడ్,, గందం ఆనంద్, వీరేశం,మహేష్, సాయి,యదయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టిన మాజీ ఎంపీపీ వన్నాడ

**-రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి వాహనదారుల ఇబ్బందులను చెక్**



**షాద్ నగర్,నవంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో ఫరక్ నగర్ మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్ మట్టి పోసి చదును చేయించారు. బుధవారం సాయంత్రం మున్సిపల్ పరిధిలోని చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో రోడ్డు గుంతల మయంగా ఉండటంతో మట్టి పోసి చదును చేయించారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనుల్లో ఆలస్యం చోటు చేసుకుంటుందని.. అక్కడ ఉన్న రహదారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, కొంతమంది జర్నలిస్టులు శ్రీనివాస్, రమేష్, శివకుమార్ లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే ఎమ్మెల్యే ఆర్ అండ్ బి డి ఈ కి ఫోన్ చేసే క్రమంలోనే అన్న మీరు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదని తానే స్వయంగా మట్టిని తీసుకువచ్చి రోడ్డుపై పోసి చదును చేయిస్తానని మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యేకు వివరించారు. దాంతో ఎమ్మెల్యే తక్షణమే ఆ పని చేయించి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులు వచ్చే ఏడాది సంక్రాంత్రి పండుగ తరువాత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అందులో భాగంగానే మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాంతో వాహనదారులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలలో ఆర్చకుడిగా పూజలు నిర్వహించిన మురళి కి ఘన స్వాగతం



**హైదరాబాద్, నవంబర్ 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలుగు రాష్ట్రాల నుంచి మొదటిసారిగా శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రధాన ఆర్చకుడిగా పూజలు నిర్వహించిన మురళికి తెలంగాణాలో ఘన స్వాగతం లభించింది.నారికేళ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో, మురళికి స్వాగతం పలుకుతూ ఘనంగా సత్కరించారు.

## వంగూరులో ఇంటింటి సర్వే పై రివ్యూ సమావేశం



**వంగూరు, నవంబర్ 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వంగూరు మండల పరిధిలో ఈరోజు ఎంపీడీవో కాన్ఫరెన్స్ హాల్లో ఇంటింటి సర్వే పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 8 మంది సూపర్వైజర్లు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేకు సంబంధించి మండల పరిధిలో 75% పూర్తిగా ఉందని ఎంపీడీవో విజయ భాస్కర్ వెల్లడించారు. సూపర్వైజర్లతో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ప్రజల నుంచి వచ్చే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి, అధికారుల సూచనల మేరకు పనిచేయాలని సూచించారు.విజయ భాస్కర్, “ప్రజలు సహకరిస్తే సర్వేను తొందరగా పూర్తి చేయగలమని” తెలియజేశారు. సర్వే గురించి సూపర్వైజర్లకు అవగాహన కల్పించడం ద్వారా ఇంటింటి సర్వే త్వరగా పూర్తి అవుతుందని అన్నారు.ఈ సమావేశంలో డిటిఓ వెంకటరమణ, ఎంఈఓ మురళి, మనోరచారి

## మక్తమాధారం -ఇబ్రహీం పట్నం బస్సు ప్రారంభం



**కడ్తాల్ , నవంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామం నుంచి ఇబ్రహీం పట్నం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు ఆర్టీసీ అధికారులను కోరడంతో ఇబ్రహీం పట్నం డిఎం స్పందించి ప్రజల సౌకర్యం కోసం బుధవారం బస్సులను ఏర్పాటు చేశారు. నూతన బస్సులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా ముదిరాజ్, మాజీ సర్పంచి సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, విలేకరి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తమాధారం గ్రామం నుంచి నిత్యం విద్యార్థులు ఇంజనీరింగ్ కాలేజీల కోసం ఇబ్రహీం పట్నం వెళ్తారని విద్యార్థులతో పాటు ప్రజలకు సౌకర్యం ఏర్పాటు కోసం మక్తమాధారం గ్రామం నుంచి ఇబ్రహీం పట్నం వరకు మూడు ట్రిప్పులు బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామం నుంచి ఉదయం 5:15, 6:30, 10:00గంటలకు బస్సులు బయలు దేరుతావని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహా గౌడ్, జంగయ్య, యాదగిరి, బండి శ్రీనివాస్, మహేందర్, నగేష్, చెన్నయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కంటే గొప్పది అన్నదానం

**-లైన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ జి. చెన్న కిషన్ రెడ్డి**



-అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

**కడ్తాల్, నవంబర్,20(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మానవసేవే మాధవ సేవ అని, అన్ని దానాల కంటే గొప్పది అన్నదానమని లైన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ జి. చెన్న కిషన్ రెడ్డి అన్నారు. కడ్తాల పట్టణానికి చెందిన కీర్తిశేషులు శ్రీ గంప విశ్వనాథం గుప్తా గారి 28వ వర్ధంతి సందర్భంగా ఆమనగల్లు లైన్స్ క్లబ్, కడ్తాల్ లియో క్లబ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని శ్రీ కీర్తిశేషులు విశ్వనాథం గారి కుటుంబ సభ్యులైన డిసిసిబి డైరెక్టర్, లయన్ గంప వెంకటేష్ గుప్తా, లయన్ శ్రీనివాస్ గుప్తా లతో కలిసి జి చెన్న కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుందని పెద్దలు చెబుతుంటారన్నారు. ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు బాటసారులకు ప్రయాణికులకు ఆకలి తీర్చడమే మానవునికి దేవుడిచ్చిన గొప్ప వరం అని అన్నారు. కులమతాల కంటే గొప్పది మానవత్వం అని దాన్ని మించిన మరో పదం లేదన్నారు. సేవా కార్యక్రమాలకు ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా గంప విశ్వనాథం గారి కుటుంబ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 400 మంది వరకు అన్న ప్రసాదం ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ సభ్యులు, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, గంప శ్రీనివాస్ గుప్తా, లైన్స్ క్లబ్ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మహేష్, బిచ్య నాయక్, చేగురి వెంకటేష్, కుమార్, సురేష్, మహేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మ ఆలయంలో శతచండీ హోమం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు



**కడ్తాల్, నవంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మైసిగండి మైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏటా కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా బుధవారం అమ్మ వారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణల నడుమ శతచండీ హోమం, పూర్ణాహుతి అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేసి విశేష పూజలు, నియమ నిష్టలతో, భక్తి శ్రద్ధలతో గావించారు. శతచండీ హోమం, పూర్ణాహుతి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చండీ హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని కొబ్బరి, మామిడి తోరణాలతో వివిధ రకాల పూలు, విద్యుద్దీపాలతో శోభయ మానంగా అమ్మవారిని అలకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుం టున్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలి వంతునాయక్, ఈఓ స్నేహ లత, తహసీల్దార్ జ్యోతి, టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, లక్ష్మమ్మ, పద్మశ్రీ, ట్రస్ట్ సభ్యులు రామావత్ భాస్కర్, అరుణ్, యాట నరసింహ, గీత, జోహార్ లాల్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు మాదరం యాదగిరి, ఆనంద్, భాను ప్రకాష్, అమూల్యపాటి, సిబ్బంది చంద్రయ్య, రాములు, కృష్ణ, శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా.. మా కోడలు వివాహానికి రండి

### -"ఎమ్మెల్యే శంకర్" కోడలు వివాహానికి ఎనుముల తిరుపతి రెడ్డికి ఆహ్వానం



**షాద్ నగర్,నవంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బావమరిది నర్సింహ కూతురు సౌమ్య వివాహానికి కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డికి ఆహ్వానం అందించారు. బుధవారం కొడంగల్ లో ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎనుముల తిరుపతిరెడ్డిని ప్రత్యేకంగా కలుసుకొని తన కోడలి వివాహానికి ఆహ్వానించారు. వచ్చె ఆదివారం 24వ తేదీన షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ గార్డెన్లో జరిగే వివాహ వేడుకకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యే శంకర్ వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, సుదర్శన్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, ముబారక్ ఖాన్, సయ్యద్ ఖదీర్, సీతారాం తదితరులు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన తన్నీరు నాగేశ్వరరావు




**ఎన్టీఆర్ జిల్లా/విజయవాడ**
విజయవాడలోని ఇంద్రప్రస్థానం హొటల్ నందు పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయి గూడెం గ్రామ సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు గారి మనవరాలి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్కపూడి గాంధీ, వైఎస్ఆర్సిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, అడ్వకేటర్ ఎన్.ఎస్ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ నిర్మాణం భూమి పూజతో ప్రారంభించిన కొంపల్లి ఐటీ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ (కిటీఈఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్...

### -మేడ్చల్ మెట్రో రైలును కూడా సాధిస్తాం-ఓరుగంటి...





**హైదరాబాద్ 20, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. భూమి పూజతో కార్యక్రమం అధికారికంగా గ్రౌండ్‌వర్క్ తో ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో 2017 నుంచి ఈ ప్రాజెక్టు సాధన కోసం నిరంతరంగా కృషి చేస్తున్న లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్, కొంపల్లి ఐటీ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ (కిటీఈఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనేక సంవత్సరాల నిరంతర కృషి ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం కండ్లకోయలో విస్తారమైన 12 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఇది 2022లో అప్పటి ఐటీ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ తరువాత ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయి. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసి) జారీ చేసిన నిర్మాణ టెండర్ల కోసం బిల్డర్లు అధైర్యపడకుండా, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మరియు అతని బృందం టీఎస్ఐఐసి, ఐటీ డిపార్ట్‌మెంట్ మరియు వివిధ ఐటీ పార్క్ డెవలపర్‌లతో నిరంతరంగా చర్చలు చేశారు. అంతిమంగా, బెంగళూరులో ఉన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎస్ఎంఎస్ ఇన్‌ఫ్రా, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) మోడల్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి ముందుకొచ్చింది.కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్‌లో 30,000 ఉద్యోగాల కల్పన అంచనాతో, ఐటీ, నివాస మరియు వాణిజ్య కార్యకలాపాల కోసం ప్రత్యేక బ్లాకులను కలిగి ఉంది. "ఈ ఐటి ప్రాజెక్ట్ నార్త్ ఐటి కారిడార్ అభివృద్ధిలో ఒక మైలురాయి మాత్రమే కాదు. ఇది ఈ ప్రాంతానికి పరివర్తనకు ప్రాతినిధ్యం వహిస్తుంది" అని ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.ఈ స్మారక అభివృద్ధితో పాటు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు 2వ దశ విస్తరణలో భాగంగా సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మేడ్చల్ మెట్రో రైలును సాధించడంపై ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మేడ్చల్ మెట్రో రైల్ సాధన సమితి (ఎంఎంఆర్ ఎస్ఎస్) క్రియాశీల సభ్యునిగా, యాదవ్ విస్తృత ప్రచారానికి నాయకత్వం వహించారు. మేడ్చల్ మెట్రో రైలు కోసం లక్ష సంతకాలను సమీకరించాలనే ఆకాంక్షతో ఇప్పటి వరకు ఇరవై వేల సంతకాలను సేకరించారు.ఉత్తర హైదరాబాద్‌కు ఇది చాలా కీలకమైన సమయం అని ఆయన అన్నారు. "నగరం చుట్టుపక్కల 360-డిగ్రీల అభివృద్ధి చాలా అవసరం, మరియు మేడ్చల్ మరియు దాని పరిసర ప్రాంతాలలో కనెక్టివిటీ మరియు మొత్తం అభివృద్ధిని మెరుగుపరచడానికి ఐటీ పార్కులు మరియు మెట్రో రైలు సేవల స్థాపన అత్యవసరం అని ఆయన అన్నారు. అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఈ అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలని మేము కోరుతున్నామని అన్నారు" మనం ముందుకు సాగుతున్నప్పుడు, కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ మరియు ఊహించిన మెట్రో రైలు ఉపాధి అవకాశాలను పెంపొందించడమే కాకుండా, హైదరాబాద్ ఉత్తర కారిడార్ యొక్క ఆర్థిక ప్రకృతి దృశ్యాన్ని వేగవంతం చేయడంలో ఉత్ప్రేరకంగా కూడా పని చేస్తాయని ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## మమిడి వెంకటమ్మ 6వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు







**బంజారాహిల్స్ నవంబర్,20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మమిడి వెంకటమ్మ 6వ వర్ధంతిని పురస్కరించుకొని, మమిడి వెంకటమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిన్న పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు మమిడి అర్విండ్, హేమంత్, జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి.ఈ సందర్భంగా 100 మంది అనాథ పిల్లలకు రుచికరమైన భోజనాన్ని అందించారు. అలాగే బసవతారకం కేన్సర్ హాస్పిటల్ మరియు ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి పరిసరాల్లో నేల పై పడుకొంటున్న నిరాశ్రయ పేదలకు 200 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు.మమిడి వెంకటమ్మ ఆశయాలను కొనసాగిస్తూ పేదలకు సేవ చేస్తామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు మానుకోటలో బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి రోడ్డుపై బైటాయింపు.






**మానుకోట, నవంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మహబూబాబాద్ ఏస్పీ క్యాంప్ కార్యాలయం ఎదుట పార్టీ ప్రముఖులతో కలిసి బుధవారం రాత్రి రోడ్డుపై బైఠాయించారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, ఎస్సీ, ఎస్టీ,బీసీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు గురువారం మహబూబాబాద్ లో తలపెట్టిన మహాధర్నాకు అనుమతివ్వాలంటూ ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు,సత్యవతి రాథోడ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో కలిసి ఆందోళనకు దిగారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మహాధర్నాకు మొదట అనుమతిస్తామని ఏస్పీ మాట ఇచ్చి ఇప్పుడు ముఖం చాటేస్తున్నారంటూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.ఈ సందర్భంగా Electric Strictly"నశించాలి నశించాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవలంభిస్తున్న రైతు, ఎస్సీ, ఎస్టీ,బీసీ,ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి","డౌన్ డౌన్ బీఆర్ఎస్ తలపెట్టిన మహాధర్నాకు అనుమతి స్తామని చెప్పి మాట ఏస్పీ డౌన్ డౌన్","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","ఉపసంహరించాలి ఉపసంహరించాలి లగచర్లలో రైతులపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించాలి "వర్థిల్లాల్లి, వర్థిల్లాల్లి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి", "అనుమతివ్వాలి అనుమతివ్వాలి కేటీఆర్ పాల్గొనే మహాధర్నాకు అనుమతివ్వాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ ఆందోళనలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ అంగోతు బింధు, బీఆర్ఎస్ నాయకులు రవికుమార్ నాయక్, యాకూబ్ రెడ్డిలతో పాటు పలువురు పార్టీ ప్రముఖులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# లగచర్లకు బయలుదేరిన బంజారా నాయకులు

కడ్తాల్ నవంబర్,20(నీలగిరి ఎక్స్ ప్రెస్)
లగచర్లలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి కడ్తాల్, ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి మండలాల నుండి మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు లగచర్లకు బయలుదేరారు. అల్లుడి స్వలాభం కోసం అమాయకపు గిరిజనుల నుండి భూములు లాక్కోవడానికి గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి అనేక రకాల ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మానుకొని గిరిజనుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్యాయం జరుగుతున్న గిరిజనులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మొన్న లగచర్లలో ఎస్టీ కమిషనర్ బృందం పర్యటిస్తే వారిని కల్వకుండా పోలీసులు అడ్డుకున్నారని, అన్యాయం పై ప్రశ్నిస్తే అమాయకపు గిరిజనులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. లగచర్లలో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రస్థాయి గిరిజన మంత్రులు, నాయకులు, గిరిజన సంఘాలు స్పందించాలని కోరారు. రేవంత్ సర్కార్ గిరిజనులపై ఇదే రకమైన ధోరణి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా



రోజుకొక విధంగా నిరసనలు దీక్షలు చేపడతామని హెచ్చరించారు. లగచర్లలో గిరిజనులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకునేందుకు ఈరోజు వారిని కలవడానికి కడ్తాల్ నుండి గిరిజన నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, ఆమనగల్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్, మాజీ ఎంపిటిసి నాగులు, మాజీ ఎంపిటిసి లచ్చిరా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్లు తులసి రామ్ నాయక్ లోకేష్ నాయక్ హరిచంద్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ రమణ, శారద పాండు, మాజీ డైరెక్టర్ రమేష్, మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్, శ్రీను నాయక్ అంజి నాయక్ మోతిలాల్ నాయక్ శ్రీను నాయక్ జగన్ సక్రు నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**-మహిళ సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ భాస్కర్**

వనపర్తి నవంబర్ 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
సైబర్ నేరాల వల్ల ఎంతో మంది బాల బాలికలు చిన్న వయసులోనే అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని మహిళ సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధ్వర్యంలో బుధవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ..సైబర్ నేరాల వల్ల ఎంతో మంది బాల బాలికలు చిన్న వయసులోనే అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికుల కారణంగా బాలబాలికలు తమ చదువుకు దూరం అవుతున్నారని అన్నారు. 18 సం నిండిన తర్వాత వివాహం చేసుకోవాలనీ, అలా లేని పక్షంలో బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం చట్టరీత్యా చర్య శిక్షకు గురవుతారని తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్ లో చాలామంది విద్యార్థులు సోషల్ మీడియాలో ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ లో అజాగ్రత్తగా ఫోటోలను షేర్ చేయడం వల్ల సైబర్ నేరగాలు వాటిని తమ కనుకూలంగా మార్చుకుంటూ అమ్మాయిలను







ఇబ్బందులకు గురి చేస్తారన్నారు. కాబట్టి అమ్మాయిలు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ పేర్కోన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సోషల్ మీడియాలో వివిధ లింక్స్ పంపించి ఇబ్బందులకు గురి చేస్తారని, ఓటిపిల పేరుతో, ఓఎల్ఎక్స్, ఫేస్ బుక్ నకిలీ ఐడిల రూపంలో, మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపి ఆ లింక్ క్లిక్ ఎలాంటి లింక్స్ వచ్చినా కూడా వాటిపైన క్లిక్ చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అదే విధంగా స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ మాట్లాడుతూ.. టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100,వయోవృద్ధులు సంబంధించి 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పని చేయాలి

**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి నవంబర్ 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిళ్ల కిష్టారెడ్డిపేట శివారులో సింగిల్ విండో, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలని బుధవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించరు అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు రైతులకు అదనంగా టార్పాలిన్ కవర్లను అందజేయాలనీ, ధాన్యం కొనుగోలు ను రోజూ మధ్యాహ్నం 3గంటల నుంచి కాంట చేయాలని అధికారులకు తెలిపారు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన వెంటనే నిబంధనలకు అనుగుణంగా తేమ శాతం ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, వెంటనే ఆన్లైన్ లో డాట ఎంట్రీ చేయించాలని



సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో వరి తూర్పు రాబట్టడానికి ఫ్యాన్ లు, టార్పలిన్ లు, గన్ని బ్యాగులు సరిపడ కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మ, సహకార సంఘాలు, వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లై తదితర అధికారులు సమన్వయంతో పని చేయాలని రైతులకు ఇబ్బందులు లేకుండా, అమ్మిన ధాన్యానికి వెనువెంటనే డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.

## విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన



వనపర్తి నవంబర్ 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని వనపర్తి జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమి అన్నారు. జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పెద్దమందడి మండల కేంద్రంలోని కేజీబీవి విద్యార్థులకు బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే పెళ్లి చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు.

## వనపర్తి పట్టణ ఎస్సైని సన్మానించిన మత్స్య సంఘం నాయకులు




వనపర్తి నవంబర్ 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
వనపర్తి పట్టణ నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన హరిప్రసాద్ ను బుధవారం మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోలె మౌని కృష్ణయ్య, ముందకోటి లక్ష్మయ్య నందిమల్ల చంద్రమౌళి కాగితాల శ్రీనివాసులు అద్దాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.ు

## వనపర్తి లో నేటి నుండి జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

**-జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు**

వనపర్తి నవంబర్ 20( నీలగిరి ఎక్స్‌ప్రెస్):
నేటి నుండి మూడు రోజులపాటు న జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన వనపర్తి పట్టణంలోని సూర్యచంద్ర ప్యాలెస్ హైస్కూల్ లో నిర్వహిస్తున్నట్లు వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి లు పాల్గొంటారని పేర్కొన్నారు.

## నూతన వధూవరులకు ఈగ మల్లేశం ఆశీస్సులు



వర్ధన్నపేట, నవంబర్ 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్డర్ ఈగ మల్లేశం తన బాల్య మిత్రుడి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన పులుగు చంద్రా రెడ్డి కూమార్తె స్రంవంతి -చంద్ర శేఖర్ రెడ్డి వివాహం బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్స్ లో జరిగింది.ఈ వివాహ మహోత్సవానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్డర్ ఈగ మల్లేశం హజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వీరితో పాటు సిలువేరు కుమార స్వామి, పింగిళి రమేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజాలు, మేడ బాబు, వెంకట్ నర్సు, తదితరులు పాల్గొన్నారు.

## అమృతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన.... బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట ఆర్సీ,నవంబర్ 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
నెక్కొండ మండలం సూరిపెల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు సురేష్ తల్లి సింగారపు అమృతమ్మ (మాజీ ఉప సర్పంచ్) సంవత్సరికం కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, వివిధ మోర్చ ల నాయకులు,యువ మోర్చ నాయకులు, పార్టీ నాయకులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## గోల్డ్ లోన్లకూ ఈఎంఐలు

**-పరిచయం చేసే యోచనలో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు**

**-రుణాల మంజూరులో లోపాల్ని గుర్తించిన ఆర్బీఐ**




గోల్డ్ లోన్లకూ త్వరలో ఈఎంఐలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం గృహ, వాహన, వ్యక్తిగత, విద్యా తదితర రుణాలకే నెలవారీ వాయిదా చెల్లింపుల (ఈఎంఐ) సౌకర్యం ఉన్నది. బంగారాన్ని తాకట్టు పెట్టి తీసుకునే అప్పులకు ఈ సదుపాయం లేదు. అయితే ఈ రుణాల మంజూరులో ఆర్బీఐ రకరకాల లోపాలను గుర్తించింది. దీంతో బ్యాంకులు, గోల్డ్ లోన్ కంపెనీల వంటి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు బంగారంపై రుణాలకూ ఈఎంఐలను తేవాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.ఇదీ సంగతి..

బంగారు ఆభరణాలను తనఖా పెట్టి తీసుకునే రుణాల్లో లోపాలను గుర్తించామని ఈ సెప్టెంబర్ 30న ఓ సర్క్యులర్‌లో ఆర్బీఐ తెలిపింది. విలువ, పరిశీలన, రుణగ్రహీత ఆర్థిక సామర్థ్యం, వేలం వంటి అంశాల్లో బ్యాంకులు, రుణదాతలు నిర్లక్ష్యం చేస్తున్నారన్నది. తీసుకున్న అప్పును తిరిగి చెల్లిస్తారా? లేదా? అన్నది చూడాలని ఆర్బీఐ అంటున్నది. దీంతో ఈఎంఐ ఆధారిత వ్యవస్థను గోల్డ్ లోన్లకూ తేవాలనుకుంటున్నట్టు బ్యాంకర్లు చెప్తున్నారు. కాగా, సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకులు రూ.1.4 లక్షల కోట్ల గోల్డ్ లోన్లను ఇచ్చాయి. గతంతో పోల్చితే 51 శాతం పెరిగాయి.

# యాపిల్ ఇండియా లాభం 2,746 కోట్లు

ఐఫోన్ల తయారీ సంస్థ యాపిల్ ఇండియా ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2,745.7 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.2,29.6 కోట్ల లాభంతో పోలిస్తే 23 శాతం ఎగబాకినట్లు కంపెనీ వెల్లడించింది. కంపెనీ ఉత్పత్తులకు దేశీయంగా డిమాండ్ అధికంగా ఉండటం వల్లనే లాభాల్లో రెండంకెల వృద్ధి నమోదైందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. అలాగే సంస్థ ఆదాయం కూడా ఏడాది ప్రాతిపదికన 36 శాతం ఎగబాకి రూ.49,321.8 కోట్ల నుంచి రూ.67,121.6 కోట్లకు చేరుకున్నది. యాపిల్ బ్రాండ్‌తో మొబైళ్ళు, ల్యాప్‌టాప్‌లు, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులను విక్రయిస్తున్నది. ఇదే సమయంలో కంపెనీ నిర్వహణ ఖర్చులు కూడా రూ.63,397 కోట్లకు పెరిగినట్లు వెల్లడించింది. దీంట్లో ఉద్యోగులపై పెట్టే ఖర్చు ఏడాది ప్రాతిపదికన 18 శాతం అధికమై రూ.2,599 కోట్లకు పెరిగినట్లు తెలిపింది.



### రెండో స్థానంలో యాపిల్

మార్కెట్ విలువ ఆధారంగా యాపిల్ సంస్థకు రెండో స్థానం లభించినట్లు కౌంటర్‌పాయింట్ రీసర్చ్ వెల్లడించింది. 21.6 శాతం వాటాతో సామ్‌సంగ్ తొలి స్థానంలో ఉంది. మరోవైపు, ఒక్కో షేరుకు రూ.9.43 లక్షల చొప్పున 35 వేల షేర్లకు రూ.3,302 కోట్లను మధ్యంతర డివిడెండ్ రూపంలో చెల్లింపులు జరిపింది.

# ఎయిర్‌టెల్‌తో జట్టుకట్టిన నోకియా


: ఫిన్‌లాండ్‌కు చెందిన టెలికం గేర్ల సరఫరా సంస్థ నోకియా.. ప్రముఖ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ నుంచి భారీ ఆర్డర్ పొందింది. దేశంలోని వివిధ రాష్ట్రాలు, నగరాల్లో 4జీ, 5జీ ఉపకరణాలు అమర్చేందుకుగాను కోట్లాది రూపాయల ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం ప్రకారం 5జీ నెట్‌వర్క్‌కు సంబంధించి బేస్ స్టేషన్ల ఏర్పాటు, బేస్‌బ్యాండ్ యూనిట్లు తదితర ఉపకరణాలు అమర్చనున్నది. ప్రస్తుతం 4జీ నెట్‌వర్క్‌కు సంబంధించి మల్టీ బ్రాండ్ రేడియోలు, బేస్‌బ్యాండ్ ఎక్విప్‌మెంట్ అమర్చేందుకు ఈ కాంట్రాక్టు కుదిరినట్లు తెలిపింది. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడానికి ఈ ఒప్పందం దోహదం చేయనున్నదని భారతీ ఎయిర్‌టెల్ వైస్ చైర్మన్, ఎండీ గోపాల్ విఠల్ తెలిపారు. గడిచిన రెండు దశాబ్దాలుగా నోకియాతో కలిసి పనిచేస్తున్నట్లు,




2జీ, 3జీ, 4జీ, 5జీ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి సంస్థ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించినట్లు చెప్పారు. ఈ ఒప్పందంతో గ్రీన్ 5జీ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి దోహదం చేయనున్నదని, అలాగే ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లో విద్యుత్ ఆదా కావడంతోపాటు కాలుష్యం తగ్గనున్నదన్నారు.

# బీచ్ లో ఎంజాయ్ చేస్తున్న టీమిండియా ప్లేయర్స్

ఆస్ట్రేలియా టూర్ కు వెళ్లిన టీం ఇండియా ప్లేయర్లు ఎంజాయ్ చేస్తున్నారు. నిన్నటి వరకు విపరీతంగా నెట్స్ లో ప్రాక్టీస్ చేసిన టీమిండియా ప్లేయర్లు.. ఆస్ట్రేలియా లో ఉన్న బీచ్ లో ఎంజాయ్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన ఓ వీడియోను కూడా టీమిండియా ప్లేయర్ కేఎల్ రాహుల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. కేఎల్ రాహుల్ తో పాటు జూరెల్, నితీష్ కుమార్ రెడ్డి లాంటి యంగ్ ప్లేయర్లు కూడా బీచ్ కి వెళ్లారు. ఈ సందర్భంగా బీచ్ లో స్విమింగ్ చేస్తూ ఎంజాయ్ చేశారు టీమిండియా ప్లేయర్లు. అయితే రోజంతా ప్రాక్టీస్ చేసి%ొ% అలసిపోయిన తర్వాత బీచ్ లో ఎంజాయ్ చేస్తున్నట్లు కేఎల్ రాహుల్ తన పోస్టుపై%ొ% రాసుకొచ్చాడు. ఇది ఇలా ఉండగా బోర్డర్ గవాస్కర్ టోర్నమెంట్ లో భాగంగా ఆస్ట్రేలియా కి వెళ్ళింది టీం ఇండియా. ఈ టోర్నమెంట్లో ఏకంగా 5 టెస్ట్ మ్యాచ్లు ఆడాల్సి ఉంది. ఇందులో నాలుగు టెస్టు మ్యాచ్లు గెలిస్తేనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్ కు అర్హత సాధిస్తుంది టీమిండియా. అందుకే టీమిండియా ప్లేయర్లు భారీగా కసరత్తు చేస్తున్నారు. ఆస్ట్రేలియా లాంటి గడ్డపైన టీమిండియా నాలుగు మ్యాచ్లు గెలవడం చాలా కష్టమే.



ఇది ఇలా ఉండగా నవంబర్ 22వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మొదటి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ పెర్త్ వేదికగా జరగనుంది.అయితే మొదటి టెస్ట్ మ్యాచ్ కు గిల్ తో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో ఉండే అవకాశాలు కనిపించడం లేదు. కొడుకు పుట్టిన నేపథ్యంలో రోహిత్ శర్మ మొదటి మ్యాచ్ కు దూరం కాబోతున్నారట. ఈ మేరకు ఇప్పటికే భారత క్రికెట్ నియంత్రణ మండలికి సమాచారం కూడా ఇచ్చారట. భారత క్రికెట్ నియంత్రణ మండలి అధికారుల పర్మిషన్ నిమిత్తమే ఆయన ఇండియాలో ఉన్నారు. అయితే రెండో టెస్టు డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. ఆ సమయానికి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియా కు వెళ్లి రెండవ టెస్ట్ ఆడతాడు. అయితే మొదటి టెస్ట్ నేపథ్యంలో రోహిత్ శర్మ అందుబాటులో లేకపోతే బుమ్రా కు కెప్టెన్సీ బాధ్యతలు ఇవ్వనున్నారు. ఈ అటు గిల్ ప్రాక్టీస్ సెషన్ లో గాయపడ్డాడు. అందుకే మొదటి టెస్ట్ కు దూరం కాబోతున్నానని సమాచారం. గిల్ ఒకవేళ దూరం అయితే అతని స్థానంలో%ొ% కేఎల్ రాహుల్ ఓపెనర్ గా బరిలోకి దిగనున్నాడు. అంతేకాదు గిల్ స్థానంలో తుది జట్టులోకి జూరేల్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అటు తెలుగు ప్లేయర్ నితీష్ కుమార్ రెడ్డికి కూడా మొదటి టెస్ట్ లో అవకాశం రానుందట. ఈ మ్యాచ్.. ద్వారా తన అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ లోకి అడుగుపెట్టబోతున్నాడు నితీష్ కుమార్ రెడ్డి. కాగా బోర్డర్ గవాస్కర్ టోర్నమెంట్ కు సంబంధించిన జెర్సీలతో%ొ% టీమ్ ఇండియా ప్లేయర్లు దిగిన ఫోటోలు తాజాగా భారత క్రికెట్ నియంత్రణ మండలి విడుదల చేసింది.

# హమ్మయ్య! పుజారా లేడు

### -ఆసీస్‌కు మేలు: హాజిల్‌వుడ్

**పెర్త్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో భాగంగా ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చిన భారత జట్టులో 'నయా వాల్' ఛటేశ్వర్ పుజారా లేకపోవడం ఆతిథ్య జట్టుకు ఎంతో కలిసొస్తుందని ఆసీస్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ అభిప్రాయపడ్డాడు. గత రెండు పర్యటనలలో భారత్..బీజీటీని సొంతం చేసుకోవడంలో పుజారాది కీలకపాత్ర. హాజిల్‌వుడ్ మాట్లాడుతూ 'ఈసారి భారత జట్టులో పుజారా లేకపోయినందుకు నాకు సంతోషంగా ఉంది. గత రెండు పర్యటనలలో అతడు కీలకపాత్ర పోషించాడు.అతడి వికెట్ తీసేందుకు ప్రతిసారి ప్రయత్నించేవాడిని' అని అన్నాడు. పుజారా లేకపోయినా ప్రస్తుతం భారత జట్టులో అద్భుతంగా




ఆడగల నైపుణ్యమున్న ఆటగాళ్లు చాలామంది ఉన్నారని అన్నాడు. ఖలీల్ స్థానంలో దయాల్ లెఫ్టార్మ్ సీమర్ యశ్ దయాల్ ఆస్ట్రేలియాలో ఖలీల్ స్థానాన్ని భర్తీ చేయనున్నాడు. బంగ్లాతో సిరీస్‌లో ఎంపికైనప్పటికీ దయాల్‌కు మ్యాచ్ ఆడే అవకాశం రాలేదు.

# స్పోర్ట్స్

## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ విడుదల..

**మూడోస్థానానికి చేరిన యువ సంచలనం తిలక్ వర్మ**




ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో వరుస సెంచరీలు సాధించిన టీమిండియా యువ స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ ఏకంగా 69 స్థానాలను మెరుగుపరుచుకొని ఏకంగా టాప్-కి చేరుకున్నాడు. తిలక్ టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో చోటు సంపాదించడం ఇదే తొలిసారి. ఇంగ్లండ్ ఆటగాడు లియామ్ లివింగ్‌స్టోన్‌ను వెనక్కి నెట్టి భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా నెంబర్ వన్ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో పాండ్యా బ్యాట్‌తో పాటు బాల్‌తోనూ అద్భుత ప్రదర్శన చేశాడు. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 3-1 తేడాతో గెలుచుకున్నది. టీ20 ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ నంబర్ వన్ ర్యాంక్‌కు చేరుకోవడం ఇది రెండోసారి. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా ఆటగాడు మార్కస్ స్టోయినిస్ నాలుగో స్థానంలో, శ్రీలంక మాజీ కెప్టెన్ వనిందు హసరంగ ఐదో స్థానంలో నిలిచారు. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో టీమిండియా యువ ఆటగాడు తిలక్ 280 పరుగులు సాధించాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. దాంతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 69 స్థానాలను మెరుగుపరుచుకొని మూడోస్థానానికి చేరుకున్నాడు. నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా ఆస్ట్రేలియా ఆటగాడు ట్రావిస్ హెడ్ కొనసాగుతుండగా.. రెండోస్థానంలో ఇంగ్లండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్ ఉన్నాడు. ఇక టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఒక స్థానం దిగజారి నాలుగో స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో రెండు సెంచరీలు సాధించిన సంజూ శాంసన్.. టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకుల జాబితాలో 17 స్థానాలను మెరుగుపరుచుకొని 22వ స్థానానికి చేరాడు. ట్రిస్టన్ స్టబ్స్ మూడు స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి, హెన్రిచ్ క్లాసెన్ ఆరు స్థానాలు ఎగబాకి 59వ స్థానానికి చేరుకున్నారు.